కనీస వేతనాలు అమలు చేయాలి


శైలజా రామయ్యర్‌కు వినతిపత్రం ఇస్తున్న సంఘం నేతలు

మన్సూరాబాద్: చేనేత కార్మికులకు కనీస వేతనాలు, రుణమాఫీ, త్రిఫ్ట్ పథకంలో చేనేత కార్మికుల డిపాజిట్ పెంచటం, నగదు బదలీ తదితర సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, అధ్యక్షుడు వనం శాంతికుమార్ కోరారు. చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, కమిషనర్ శైలజా రామయ్యర్‌కు వేర్వేరుగా గురువారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా చేనేత కార్మికులకు కనీస వేతనాలు పెంచి కార్మికుల వేతనాలపై 8 శాతం జమ చేయాలని ఆదేశించారని పేర్కొన్నారు. చేనేత కార్మికుల రుణాలు మార్చిలో రద్దు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. వినతి ఇచ్చిన వారిలో రమేష్, మురళీధర్, నరహరి, వెంకటనర్సు, నర్సింహా పాల్గొన్నారు.

వైఎస్సార్ చౌరస్తా జంక్షన్ సుందరీకరణ

మన్సూరాబాద్: వైఎస్సార్ చౌరస్తా జంక్షన్‌లో పౌంటియిన్ ఏర్పాటు చేయనున్నట్లు మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. సుందరీకరణ పనులను గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. జంక్షన్ సర్కిల్ పెద్దగా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, రింగ్‌ను కొద్దిగా తగ్గించి పనులు చేపడుతున్నామన్నారు. గతంలో ఇక్కడ ఉన్నట్లుగానే వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి జంక్షన్‌కు వైఎస్సార్ జంక్షన్‌గా నామకరణం చేయనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా ఇక్కడ ఉన్న ఆక్సిజన్ పార్కు పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని సూచించారు. కార్పొరేటర్ వెంట ఎంజాల జగన్, పొరంద సాయి, తదితరులు ఉన్నారు.


జంక్షన్ సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న నర్సింహారెడ్డి

కాంగ్రెస్ హయాంలోనే అమరుల కుటుంబాలకు న్యాయం


యాదయ్య విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మధుయాష్కీ గౌడ్

నాగోలు: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అమరవీరుల కుటుంబాలకు అన్యాయం జరిగిందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ అన్నారు. కొత్తపేట చౌరస్తాలో ఏర్పాటు చేసిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానంతో అమరుడైన సిరిపురం యాదయ్య వర్ధంతి కార్యక్రమంలో మధుయాష్కీగౌడ్ హాజరై యాదయ్య విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ పేరుతో కేసీఆర్ కుటుంబం రాజకీయంగా ఎదిగిందే తప్పా.. అమరవీరుల కుటుంబాలకు చేసిందేమీ లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ కోసం ఉద్యమించిన గద్దర్, పాశం యాదగిరి, జయరాజ్ ఎంతోమంది ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వ స్థలం, ఆర్థిక సహాయం అందించిందన్నారు.ఈ కార్యక్రమంలో వజీర్ ప్రకాష్ గౌడ్, బేర బాలకిషన్, వెంకటేష్ గౌడ్, లింగాల కిషోర్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, కుట్ల నర్సింహా యాదవ్, పాశం అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

యాదయ్య త్యాగం మరువలేనిది

దిల్‌సుఖ్‌నగర్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో యువకిషోరం సిరిపురం యాదయ్య త్యాగం మరువలేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేవభాస్కర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కొత్తపేట చౌరస్తాలో గురువారం నిర్వహించిన కెరటం సిరిపురం యాదయ్య వర్ధంతిలో దేప భాస్కర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఉస్మానియా యూనివర్సిటీ ఎన్‌సీసీ గేట్‌కు యాదయ్య పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. శంకర్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, ధనరాజ్ గౌడ్, శివప్రసాద్, మధుసూదన్‌రావు, రవీంద్ర, రమేష్ నేత, నరసింహ, ఇమ్రాన్ అలీ, సైదులు, నయీం, జంగారెడ్డి, శివ, కల్యాణ్ యాదవ్, కిరణ్ నబీ, కిషోర్, రంజిత్, అరుణ, శైలజ, సంగీత, రవళి, సుశీల పాల్గొన్నారు.


యాదయ్య విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న సుజాతానాయక్

హస్తినాపురం: డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న పనులను గురువారం ఆమె ఆయా కాలనీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు కనీస వసతులైన రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, వీధి దీపాల వంటి సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్పొరేటర్ గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మమత, మల్లేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కృషి

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రశాంత్‌రెడ్డి

మహేశ్వరం: గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అమనగంటి ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామంలో నిలిచిపోయిన బీటీరోడ్డు నిర్మాణ పనులను గురువారం ఆయన పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుమ్మలూరు–మహేశ్వరం మండల కేంద్రం వరకు గల బీటీ డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు విడుదల కాకపోవడంతో పనులు నిలిచిపోయాయని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ ప్రత్యేక చొరవతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులు చేయించారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేసిందని ఆరోపించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో చొరవ తీసుకున్న కేఎల్లార్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్, మాజీ సర్పంచ్ మద్ది కరుణాకరర్‌రెడ్డి, పార్టీ నాయకులు మహేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, దానయ్య, సంగారెడ్డి, మహబూబ్, అంజయ్య, కృష్ణ, శేఖర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.


పనులు ప్రారంభిస్తున్న నాయకులు, గ్రామస్థులు

ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు

షాద్‌నగర్: జల్‌పల్లి మున్సిపాలిటీలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ఎప్పటికప్పుడూ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతకింది నవీన్‌గౌడ్ కోరారు. గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను మున్సిపల్ సిబ్బందితో కలిసి గురువారం పరిష్కరించారు. కొన్ని బస్తీ రహదారులపై పేరుకుపోయిన మట్టి వ్యర్థాలను డోజర్‌తో శుభ్రం చేయించి, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నవీన్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం పాలకమండలి లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




ఇరువైపులా వేసిన గ్రిల్ ఫెన్సింగ్

కాలనీలకు వెళ్లాలంటే.. కిలో మీటర్ తిరగాల్సిందే!

నత్తనడకన విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు

- ఇరువైపులా గ్రిల్స్ ఏర్పాటు
- ఒక కిలోమీటర్ దూరంతో యూటర్న్‌లు
- ఎఫ్ఓబీలు నిర్మించాలని వేడుకోలు


హయత్‌నగర్ ఆర్టీసీ డిపో వద్ద ప్రమాదకరంగా రోడ్డు దాటుతున్న పాదచారులు

వనస్థలిపురం: విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఎల్‌బీనగర్ చింతలకుంట నుంచి హయత్‌నగర్ వరకు సాగుతున్న పనులతో రహదారికి ఇరువైపుల ఉన్న కాలనీల ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎక్స్‌ప్రెస్ హైవే కావడంతో ఎక్కడా ఆగకుండా వాహనాలు సాఫీగా వెళ్లేలా జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీసు రోడ్లను మినహాయించి ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయడంతో కాలనీలకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలకు వెళ్లడానికి సరైన డివైడర్ కటింగ్‌లు లేకపోవడంతో కిలో మీటర్ల దూరం ప్రయాణించి యూటర్న్‌ల వద్ద నుంచి తిరిగి వెనక్కి వచ్చి కాలనీలకు వెళ్లాల్సి వస్తుండడంతో ఆయా కాలనీల ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. ఈ పనులు దాదాపుగా రెండేళ్ల నుంచి కొనసాగుతున్నాయి. ఇప్పటికే చాలా వరకు ట్రంక్‌లైన్, సర్వీస్ రోడ్లు పూర్తిచేసి రహదారి ఇరువైపులా ఇనుప గ్రిల్స్‌ను ఏర్పాటు చేశారు.

ప్రమాదకరంగా గ్రిల్స్ దాటుతూ..

కిలోమీటర్ల వరకు డివైడర్ కటింగ్‌లు లేక ఆయా కాలనీలకు వెళ్లే ప్రజలు దూరంలో ఉన్న డివైడర్ కటింగ్ వరకు వెళ్లి, మలుపు తీసుకుని తిరిగి వెనక్కి రావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పలు చోట్ల పాదచారులు ప్రమాదమని తెలిసినప్పటికీ తప్పని పరిస్థితుల్లో గ్రిల్స్ మధ్యనుంచి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రోడ్డు దాటాల్సిన దుస్థితి నెలకొందని ఆయా ప్రాంతాల వారు వాపోతున్నారు. చింతలకుంట నుంచి కిలో మీటర్ దూరంలో ఉన్న పనామా చౌరస్తా వద్ద, అక్కడి నుంచి కిలోమీటర్ దూరంలో ఉన్న ఆటోనగర్ వద్ద, మరో కిలోమీటర్ దూరంలో ఉన్న హయత్‌నగర్ వద్ద, కిలో మీటర్ దూరంలో ఉన్న వర్డ్ అండ్ డీడ్ వద్ద డివైడర్ కటింగ్స్ ఉన్నాయి.

ఇబ్బందులు పడుతున్న కాలనీలివే..

చింతలకుంట నుంచి హయత్‌నగర్ వెళ్లే దారిలో కుడి వైపు ఉన్న అభ్యుదయ నగర్, ప్రశాంత్‌నగర్, హిల్ కాలనీ, సుష్మా సాయినగర్, హుడా సాయినగర్, ద్వారకామయినగర్, హైకోర్టు కాలనీ, భాగ్యలతా కాలనీ, రాఘవేంద్ర కాలనీ, ఆర్టీసీ డిపో, హయత్‌నగర్ కోర్టులు, హయత్‌నగర్ ఓల్డ్ విలేజీల ప్రజలు కిలోమీటర్ల దూరంలో ఉన్న యూటర్న్‌ల వద్దకు వెళ్లి తిరిగి వెనక్కి రావాల్సిన పరిస్థితి ఉంటుంది. జాతీయ రహదారికి మరోవైపు ఉన్న కాలనీలవాసులదీ అదే పరిస్థితి. ఆయా బస్టాపుల వద్ద బస్ దిగిన పాదచారులు దూరంలో ఉన్న యూటర్న్‌ల వద్దకు వెళ్లలేక గ్రిల్స్ మధ్యనుంచి రోడ్డు దాటుతూ ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎఫ్ఓబీలు నిర్మించాలి ..



జాతీయ రహదారిపై డివైడర్ కటింగ్‌లు లేక కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు కిలోమీటర్ల దూరంలో ఉన్న యూటర్న్‌ల వరకు వెళ్లి వెనక్కి వచ్చి కాలనీలకు వెళ్లాల్సిన పరిస్థితి. హైకోర్టుకాలనీ, భాగ్యలతా తదితర కాలనీల వద్ద యూటర్న్‌లు లేకపోవడంతో కాలనీలలోకి బస్సులు రావడం లేదు. ప్రధాన కాలనీల వద్ద యూటర్న్‌లు ఏర్పాటు చేసి అవసరమైన చోట ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలి.

–కేఎల్.నర్సింహారావు, శారదానగర్ కాలనీ

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమాటా రూ.13, వంకాయ రూ.18, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.28, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.09, క్యారెట్ రూ.18, దొండ రూ.40, ఆలుగడ్డ రూ.20, ఉల్లిగడ్డ రూ.34, గోకరకాయ రూ.40, దోసకాయ రూ.28, సొరకాయ రూ13, పొట్లకాయ రూ.13, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.40, చామగడ్డ రూ.41, మునగ రూ.55, కందగడ్డ రూ.65, బీట్‌రూట్ రూ.19, కీర రూ.23, బీన్స్ రూ.40, క్యాప్సికమ్ రూ.35. చిలుగడదుంప రూ.28. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

మెరుగైన వైద్య సేవలందించాలి


సురేష్‌తో వివరాలపై ఆరా తీస్తున్న అజేయ్‌కుమార్

మలక్‌పేట: తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజేయ్‌కుమార్ గురువారం మలక్‌పేట ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. విద్యార్థుల కోసం చేపట్టిన కంటిపరీక్షల కేంద్రాన్ని పరిశీలించారు. కంటి పరీక్షలకు పాఠశాలల నుంచి ఏ విధమైన స్పందన వస్తుందో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని సమస్యలు, వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్‌కుమార్, కంటి వైద్యులు డాక్టర్ లింగం గౌడ్, ఏఓ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సాయికోటి జప మహాయజ్ఞం


మహాయజ్ఞంలో పాల్గొన్న భక్తులు

చైతన్యపురి: దక్షిణ షిరిడీగా ప్రసిద్ధి చెందిన దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో ఉత్తరాయణ పుణ్య కాలం పవిత్ర మాఘమాసం సందర్భంగా శ్రీసాయి కోటి జప మహాయజ్ఞ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసాయి నాథాయ నమఃమంత్రంతో బాబాకు గోధుమ ధాన్యంతో జపం చేసి వాటిని భిక్షగా సమర్పిస్తున్నారు.

కాలనీల్లో హాస్టళ్లకు అనుమతి ఇవ్వొద్దు

మలక్‌పేట: కాలనీల్లో ప్రైవేట్ హాస్టళ్లకు అనుమతి ఇవ్వొద్దని దిల్‌సుఖ్‌నగర్ రెసిడెన్షియల్ అసోసియేషన్ నాయకులు గురువారం మలక్‌పేట సర్కిల్ ఏఎంహెచ్ఓకు ఫిర్యాదు చేశారు. కాలనీలో 40 కుటుంబాలు ఉన్నాయని ఇప్పటికే గర్ల్స్ హాస్టల్ ఉన్నాయని, బాయ్స్ హాస్టల్ ఏర్పాటు చేస్తే కాలనీలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై మలక్‌పేట ఇన్‌స్పెక్టర్, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు హెచ్ఆర్ విశ్వనాథ్(హెచ్ఆర్ ప్రవీణ్), ప్రధాన కార్యదర్శి ఉదయ్‌కుమార్, కోశాధికారి విష్ణు తెలిపారు.

వీధి దీపాల నిర్వహణను మెరుగుపర్చండి

దిల్‌సుఖ్‌నగర్: డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లోని వీధి దీపాల నిర్వహణను మెరుగుపర్చాలని ఆర్‌కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి సూచించారు. డివిజన్‌లోని పలు కాలనీల్లో గురువారం కార్పొరేటర్ పర్యటించగా తమ కాలనీల్లోని పార్కుల్లో విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసినా అవి వెలగటం లేదని, పారిశుద్ధ్య సమస్యలు ఉన్నాయని కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పార్కుల్లో వెలగని వీధి దీపాలను మార్చి కొత్తవి ఏర్పాటు చేసి పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చూడాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తిమృతి


మృతి చెందిన వెంకన్న

హయత్‌నగర్: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. హయత్‌నగర్‌లోని రంగనాయకుల గుట్ట సుధీర్‌కుమార్ కాలనీకి చెందిన సోరపు వెంకన్న పెయింటర్‌గా పని చేస్తున్నాడు. ఆయనకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఇంట్లో చిన్న చిన్న తగాదాల కారణంగా కొంత కాలంగా పెద్ద అంబర్‌పేట్‌లో ఉంటూ పనులు చేసుకుంటున్నాడు. గురువారం పెద్ద అంబర్‌పేట్ పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ సమీపంలో కూర్చున్న చోటనే కుప్పకూలి మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. విషయం తెలుసుకున్న భార్య పూలమ్మ తన భర్త మృతిపై విచారణ చేయాలని ఫిర్యాదు చేసింది.

దారి దోపిడీకి పాల్పడిన ముగ్గురి రిమాండ్

నాగోలు: దారి దోపిడీకి పాల్పడిన ముగ్గురిని రిమాండ్‌కు తరలించిన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 17న రమేష్ అనే వ్యక్తి రాత్రి 10 సమయంలో అల్కాపురి వద్ద రోడ్డు దాటుతుండగా ఆటోలో ముగ్గురు వచ్చి రమేష్‌ను బెదిరించి అతని వద్దనున్న సెల్‌ఫోన్, పర్స్ లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించారు. అంబర్‌పేటకు చెందిన షాన్‌వాజ్ అహ్మద్, తలపుల నవీన్, మాడపల్లి స్వప్నను రిమాండ్‌కు తరలించారు.

ఎల్ఐసీలో క్లాస్ త్రీ, ఫోర్ ఉద్యోగ నియామకాలు చేపట్టాలి


బ్రాంచి మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

చైతన్యపురి: ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు జీవిత భీమా సంస్థలో క్లాస్ త్రీ, ఫోర్ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచిలో గురువారం భోజన విరామ సమయంలో ఉద్యోగులు నిరసన తెలిపారు. అలాగే జీవిత బీమా సంస్థలో అతి పెద్ద సంఘమైన ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌ను గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంస్థ ప్రతి సంవత్సరం మంచి వ్యాపారం ప్రగతి సాధిస్తుందని, 2017 తర్వాత 15 వేల మంది క్లాస్ త్రీ, ఫోర్ ఉద్యోగులు పదవి విరమణ పొందటంతో ఉన్న ఉద్యోగులపై భారం పెరగిందని సంఘం ప్రసిడెంట్ ఏపీబీ మోరే, కార్యదర్శి సోమ్లానాయక్ అన్నారు. అనంతరం బ్రాంచి మేనేజర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుమరంజిత, అనురాధ, విద్యావతి, మురళీకృష్ణ, లీల, సునీత, కామేశ్వరి, శివపార్వతి పాల్గొన్నారు.

50 శాతం రిజర్వేషన్‌కు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తా

నాగోలు: స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్‌పై ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. గురువారం న్యూనాగోలు కాలనీలోని ఎస్‌పీ డాంగే భవన్‌లో బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంతకు ముందు జరిగిన సర్వేలో పాల్గొనని వారు ప్రస్తుతం జరుగుతున్న కులగణనలో పాల్గొనాలని సూచించారు. బొడ్డుపల్లి కృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఈ నెల 28వ తేదీ వరకు జరుగుతున్న కుల గణనలో బీసీ హక్కుల సాధన సమితి సభ్యులు సర్వేలో నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోనున్నామన్నారు. బీసీ సామాజిక వర్గాల కుల గణన రిపోర్టు ఆధారంగా మార్చి నెలలో బీసీ మేధావులతో పాటు అన్ని పార్టీల రాష్ట్ర నాయకులు సమావేశం ఏర్పాటు చేయాలని ఇటీవల జరిగిన బీసీ హక్కులసాధన సమితి సమావేశంలో నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాతరాజు నరసింహ, రూపాని లింగస్వామి, యాదయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ధనుంజయ నాయుడు

9 ఏళ్లుగా లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవాలు


ట్రస్టు ఫౌండర్ సభ్యులు

నాగోలు: లక్ష్మీ నరసింహస్వామి పుట్టినరోజు నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజు 9 సంవత్సరాల పాటు 108 లక్ష్మీ నర్సింహా స్వామి కల్యాణాలు నిర్వహిస్తున్నామని లక్ష్మీనరసింహస్వామి కల్యాణ వైభవ ట్రస్ట్ అధ్యక్షుడు జగిని ఫర్నిచర్ అధినేత జగిని శ్రీనివాస్ గుప్తా తెలిపారు. గురువారం ఎల్‌బీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 108 కల్యాణాలు జరిపించానే దైవ సంకల్పంతో 9 మందితో ఈ ట్రస్ట్ ఏర్పాటు చేశామన్నారు. స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని ఏప్రిల్ 4, 2022 నుంచి నిర్వహిస్తున్నామని ఇప్పటి వరకు 37 కల్యాణాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గుబ్బ లింగేశ్వర్ గుప్తా, నరేందర్ గుప్తా, సంఘమేశ్వర్ గుప్తా, సాంబమూర్తి గుప్తా, నాంపల్లి శ్రీనివాస్, భాస్కర్, జూలూరు శ్రీనివాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగిసిన దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురంలోని కుర్తాల పీఠం శ్రీ ప్రత్యంగిరా దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిసాయి. బుధవారం రాత్రి అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం విశేష పుష్పాలంకరణలో దర్శనమిచ్చారు. ఆర్‌కేపురం డివిజన్‌లోని వివిధ కాలనీలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల కోలాటాల నడుమ అమ్మవారిని ఊరేగించారు. మునిపల్లె శ్రీనివాస్ సువర్ణలత, రమేష్ వర్మ, విఠల్ శర్మ, నిఖిల్, అరుణ,హేమ, రాధ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు



ఈ-నామ్‌ను పక్కాగా అమలు చేయాలి

చాదర్‌ఘాట్: మిర్చి సీజన్ నేపథ్యంలో పక్కాగా ఈ-నామ్‌ను అమలు చేయాలని రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ అధికారి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మలక్‌పేట్‌లోని మా ర్కెట్ కార్యాలయంలో మాట్లాడుతూ.. ఈ-నామ్ అమలుపై రైతులు, వ్యాపారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ-నామ్ అమలుతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మిర్చి ధరలు పడిపోవడం కొంత ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. అదే విధంగా వేసవిలో రైతులకు చలివేంద్రాల ఏర్పాటుపై వ్యాపారులతో సమావేశం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు దామోదర్, చిలుక నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ బకాయిలు చెల్లించండి

చాదర్‌ఘాట్: ట్రేడ్ లైసెన్స్ ఫీజు బకాయిలను మార్చి 31లోగా చెల్లించాలని మలక్‌పేట్ సర్కిల్ ఏఎంహెచ్ఓ రుద్ర శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ యాప్ లేదా మీసేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ సీనియర్ సిటిజన్ సర్వీస్ సెంటర్ ద్వారా చెల్లించాలన్నారు. గడువు లోగా చెల్లించకుంటే జరిమానా విధిస్తామన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు


మిద్దెల జితేందర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు

చంపాపేట: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు గురువారం చంపాపేటలోని సేవాదళ్ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంఘటిత, అసంఘటిత కార్మిక నేతలు హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుయాష్కీగౌడ్, చల్లా నర్సింహారెడ్డి, రాకేష్ శెట్టి, రాజశేఖర్‌రెడ్డి, బద్రీనాథ్, వెంకటరెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, గోపాల్‌ముదిరాజ్ పాల్గొన్నారు.